




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 350 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ బుధవారం జులై 16 2025


# మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్

**-ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డికి ఎదురుదెబ్బ**

**-ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు**

**-సిట్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. మద్యం అమ్మకాల్లో పారదర్శకతను తగ్గించేందుకు ఆన్ లైన్ పేమెంట్ విధానాన్ని మాన్యువల్ మోడల్ గా మార్చడంలో మిథున్ రెడ్డిది కీలక పాత్ర అని సిట్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ముడుపులు ఇచ్చిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులు ఇచ్చారని, దీని కారణంగా ప్రభుత్వ ఖజానాకు రూ. 3,500 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ స్కామ్ లో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అని లూథ్రా కోర్టుకు తెలిపారు. ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని చెప్పారు. మిథున్ రెడ్డికి నేర చరిత్ర ఉందని... ఆయనపై ఇప్పటికే 8 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆయన దాఖలు చేసిన బెయిల్



పిటిషన్ ను కొట్టివేయాలని కోరారు. మిథున్ రెడ్డి తరపున టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంతో మిథున్ రెడ్డికి సంబంధం లేదని ఆయన కోర్టుకు తెలిపారు. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇటీవలే ఈ వాదనలను విన్న హైకోర్టు ఈరోజుకు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా మిథున్ రెడ్డి ముందుస్తు బెయిల్ ను కొట్టివేస్తూ ఈరోజు తీర్పును వెలువరించింది.

# నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

**-పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్**

**-తానే ఇసుక అక్రమాలకు పాల్పడలేదని స్పష్టీకరణ**

**-మంత్రిగా ఉన్నప్పుడు పేర్ని నాని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ**



మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై కూటమి మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాని రవాణా శాఖ మంత్రిగా, కొడాలి నాని పౌరసరఫరాల శాఖ మంత్రిగా భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అమాయకుల పేర్ల మీద కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. పైగా నేను ఇసుక అక్రమాలకు పాల్పడ్డానంటూ ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మరి పేర్ని నాని కూడా ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా అని కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. చివరికి కులాల మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే స్థాయికి పేర్ని నాని దిగజారారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ పట్టాలు పంపిణీ చేసింది ఎవరు? అని నిలదీశారు. పేర్ని నాని బందరుకే కాదు... మన రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు అంటూ ఎద్దేవా చేశారు.

## తగ్గిన వరద ప్రవాహం ..

# శ్రీశైలం గేట్లు మూసివేత

**-ఈ నెల 8న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను తెరిచి దిగువకు నీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు**

**-సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలంకు తగ్గిన వరద ప్రవాహం**

**-శ్రీశైలం వద్ద ప్రస్తుత నీటిమట్టం 882.50**

**-కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,753 క్యూసెక్కులు నాగార్జునసాగర్ కు విడుదల**

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి గత పది రోజులుగా కొనసాగిన వరద ప్రవాహం ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది. వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు అన్ని గేట్లను అధికారులు మూసివేశారు. ప్రస్తుతం జూరాల, సుంకేసుల నుండి శ్రీశైలం జలాశయానికి 65,985 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,753 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.50 అడుగులుగా నమోదైంది.గత వారం సుంకేసుల, జూరాల నుంచి నిత్యం



లక్షకు పైగా క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 8న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో డ్యామ్ అధికారులు గేట్లను తెరిచిన విషయం విదితమే. అయితే, గత నాలుగు రోజులుగా వరద తగ్గుముఖం పట్టడంతో అధికారులు గేట్లు మూసివేశారు.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి

## -: కేటీఆర్

రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.



# జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు


## -భూసేకరణను అడ్డుకోవాలని వినతి

**-కరేడు భూముల్లో సోలార్ పరిశ్రమ**

**-ఇటీవలే భూసేకరణకు నోటిఫికేషన్ జారీ**

**-తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు**

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. “రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు” అని వివరించారు





# బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్

**-పెద్దారెడ్డి పాదయాత్రలో జేసీపై సిద్ధార్థ రెడ్డి విమర్శలు**

**-నీలాంటి బచ్చా లీడర్లు చాలా మంది వచ్చిపోయారన్న జేసీ**

**-రాత్రిపూట కన్ను ఎగరేస్తే ఎలా ఉంటుందో నీకు తెలుస్తుందని వార్నింగ్**

వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్ర సందర్భంగా పెద్ద పప్పూరులో జేసీ ప్రభాకర్ రెడ్డిని ఉద్దేశించి సిద్ధార్థ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై జేసీ స్పందిస్తూ... నీలాంటి బచ్చా లీడర్లు ఎంతో మంది వచ్చి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. రప్పా రప్పా కాదు... రాత్రిపూట కన్ను ఎగరేస్తే ఎలా ఉంటుందో నీకు తెలుస్తుందని జేసీ వార్నింగ్ ఇచ్చారు. నువ్వు మాట్లాడే భాష మేం కూడా మాట్లాడగలం, నీకంటే ఎక్కువ బూతులు మాట్లాడగలమని చెప్పారు. కానీ, ఆ భాష తాము మాట్లాడితే ప్రజలు ఒప్పుకోరని అన్నారు. పొగరు తగ్గించుకుని మంచిగా ఉండాలని హితవు పలికారు. నీకు మంచి భవిష్యత్తు ఉంది, దాన్ని కాపాడుకో అని సూచించారు

# ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటాసెంటర్స్ రంగాల్లో 10లక్షల ఉద్యోగాలు లక్ష్యం

## వేగవంతంగా కంపెనీల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి-త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, రీజనల్ స్పోక్స్ సెంటర్లు

## మరింత సులభతరంగా మనమిత్ర సేవలు అందేలా చూడండి- ఐటి, ఎలక్ట్రానిక్స్, జిసిసి, డాటా సెంటర్లపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



అక్షర విజేత అమరావతి:
రాబోయే నాలుగేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జిసిసి) ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజిఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి), డాటాసెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు లక్షకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటుచేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మక సంస్థలైన టిసిఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తిచేశామని అధికారులు తెలిపారు. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటీవల తమ బెంగుళూరు పర్యటనలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి)ల ఏర్పాటుకు ఎఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35వేల ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఎంఓయులు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు.

**త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్ ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. దీంతోపాటే విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టిసిఎస్, ఎల్ అండ్ టి, ఐబిఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్లసేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్ల వినియోగంపై నెలకో జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు.

**మనమిత్ర సేవలు విస్తృతపర్చండి**

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృత ప్రచాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలకు 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కులధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్నిరకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్ తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని



అన్నారు. రాష్ట్రంలోని 45వేల ప్రభుత్వపాఠశాలల్లో ప్రతిస్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్ పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటి అండ్ సి స్పెషల్ సెక్రటరీ సుందర్ ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సిఓ ప్రకార్ జైన్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

---

# చంద్రబాబు నాయకత్వంతోనే పేదల జీవితాల్లో ఆర్థిక వృద్ధి : ప్రత్తిపాటి

**- పేదరిక నిర్మూలన కోసమే ముఖ్యమంత్రి పీ-4కు శ్రీకారం చుట్టారు**

**- గణపవరంలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, కొమ్మాలపాటి.**

**- పలు అభివృద్ధి పనులు ప్రారంభించి ఏడాది పాలనను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు.**

అక్షర విజేత గణపవరం
రాష్ట్రంలో పేదరికం పోవాలన్నా... అన్నివర్గాలు వృద్ధిలోకి రావాలన్నా చంద్రబాబు నాయకత్వమే కీలకమని, అందుకోసం ప్రజలు మరో 15 ఏళ్లు కూటమిప్రభుత్వాన్నే ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. పేదరిక నిర్మూలనకోసమే ముఖ్యమంత్రి పీ-4కు శ్రీకారం చుట్టారని, తొలిదశలో రాష్ట్రంలోని 15లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణతో కలిసి నాదెండ్ల మండలం గణపవరంలో పర్యటించారు. తొలుత దాతల సహకారంతో నిర్మించిన బస్ షెల్టర్, కల్వర్ట్ లను భాష్యం రామకృష్ణతో కలిసి ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం కొమ్మాలపాటితో కలిసి ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ప్రత్తిపాటి, కొమ్మాలపాటి ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమిప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు.

**రూ.34లక్షల వ్యయంతో ఫిల్టర్ బెడ్ల సమస్య పరిష్కరించనున్నాం..**

ఫిల్టర్ బెడ్ల సమస్య పరిష్కరించి, గణపవరం గ్రామ తాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరించబోతున్నామని ప్రత్తిపాటి చెప్పారు. అందుకోసం రూ. 34లక్షలతో పనులు ప్రారంభించనున్నామన్నారు. త్వరలోనే గణపవరంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి తొలగించి, ఎప్పటిలానే పంచాయతీగా కొనసాగిస్తామని, ప్రజల కోరికమేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, నెలరోజుల్లనే ప్రక్రియ పూర్తవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ తరుపున నరసరావుపేట ఎంపీగా పోటీచేసిన వేణుగోపాల రెడ్డి గెలుపులో గణపవరం కీలకపాత్ర పోషించిందన్నారు.

**గతపాలకులు దోపిడీకోసమే గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనం చేశారు..**



గత పాలకులు గణపవరం.. మానుకొండవారిపాలెం... పసుమర్రు గ్రామాల్ని అన్యాయంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, కేవలం దోపిడీకోసమే ఆ నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ముక్కూముఖం తెలియని మాజీ అవినీతిమంత్రి గణపవరానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. చివరకు కాలువలు, వాగుల్లో పూడిక కూడా తీయకుండా రైతుల్ని కష్టాలపాలు చేశారని ప్రత్తిపాటి చెప్పారు. కూటమిప్రభుత్వం లిఫ్ట్ ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, దానిలో భాగంగానే ఓగేరు, కుప్పగంజి, నక్కవాగుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం రానివారు సచివాలయం సిబ్బందిని సంప్రదించి, సమస్యలు పరిష్కరించుకోవాలని, అన్నదాతా సుఖీభవ సాయం పొందడానికి ఉన్న సమస్యల్ని కూడా రైతులు పరిష్కరించుకోవాలన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపీ లావు, మంత్రి గొట్టిపాటి కీలకపాత్ర పోషిస్తున్నారు.**

దేశంలో రూ.4వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ ఒక్కటేనని, బీహార్లో రూ.400లు ఇస్తుంటే, తెలంగాణలో రూ.2,600 మాత్రమే ఇస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నరసరావు పేట ఎంపీ కృష్ణదేవరాయలు నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, కేంద్రనిధుల సాధనలో చురుగ్గా వ్యవహరిస్తున్నారని, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి






రవికుమార్ ప్రజల సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారని, అభివృద్ధిపనులకు అవసరమైన నిధుల మంజూరులో ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తెస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో ఆర్క్ రామకృష్ణ, పేర్ని వీరనారాయణ, కొమ్మినేని శ్రీనివాసరావు, ఆర్టీసీ డీఎం రాంబాబు,టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, హిమవంతరావు, పెంట్యాల శేషయ్య, కందుల రమణ, కెల్లంపల్లి ఆచయ్య, నల్లమోతు హరిబాబు, ఇనగంటి జగదీష్, గాలి బుచ్చయ్య, హుస్సేన్, సలిశం శ్రీను, కాకుమాను సాయి, జాను, గాత్రం గాగాలిన్, కంచర్ల శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



---

# ఇండియన్ రెడ్ క్రాస్ అసోసియేషన్ కార్యవర్గ సర్వసభ్య సమావేశం



అక్షర విజేత చిలకలూరిపేట
ఇండియన్ రెడ్ క్రాస్ అసోసియేషన్ కార్యవర్గ సర్వ సభ్య సమావేశం ఈ నెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వున్న రెడ్ క్రాస్ భవన్ లో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షులు, మరియు తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు పై చర్చ వుంటుందన్నారు. అలాగే గతంలో పనిచేసిన కార్యక్రమాల పై సమీక్ష చేయనున్నట్టు వివరించారు. గత కొంత కాలంగా రెడ్ క్రాస్ సేవలు స్థబ్దంగా ఉన్నందున నూతన కమిటీ ఏర్పాటు చేసి సేవలను విస్తృతం చేయనున్నట్టు తహసిల్దార్ తెలిపారు. సభ్యులు వచ్చేటప్పుడు తమ ఐడెంటిటీ కార్డులు తీసుకు రావాలన్నారు. అలాగే నూతనంగా సభ్యులుగా చేరేవారు సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరవచ్చు అన్నారు.

## ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిని పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటాం అర్బన్ సీఐ రమేష్

అక్షర విజేత చిలకలూరిపేట
పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థినుల భద్రతకు సంబంధించి అర్బన్ సీఐ పి. రమేష్ మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గాంధీనగర్, సుబ్బయ్యతోట, శారదా హైస్కూల్, ఈస్ట్ క్రిస్టియన్ పేట, బీఆర్ఐజీ పండరీపురం వంటి అనేక విద్యాసంస్థలు ఉన్నాయని, ఇక్కడ చాలా మంది యువత చదువు నిమిత్తం పాఠశాలలకు, కళాశాలలకు వస్తున్నారని ఆయన తెలిపారు.కొంతమంది ఆకతాయిలు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే, వచ్చే సమయాల్లో ఆ సెంటర్ల వద్ద నిలబడి ఈవ్ టీజింగ్‌కుపాల్పడుతున్నారని సమాచారం అందిందని సీఐ రమేష్ వెల్లడించారు. ఈ సమాచారం నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో కొన్ని టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీమ్‌లు ప్రతిరోజు అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.“ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిని తీసుకువచ్చి సరిగా కౌన్సిలింగ్ చేసి పంపిస్తున్నాం. కానీ, మరలా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, అటువంటి వ్యక్తులపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తాం,” అని సీఐ రమేష్ హెచ్చరించారు.విద్యార్థులంతా మైనర్లు అని, వారి జోలికి వెళ్లొద్దని ఆయన యువతకు సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉండాలనే ఆశయంతో వస్తున్నారని, అటువంటి వారిని రోడ్లపైన నిలబడి ఈవ్ టీజింగ్ చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు. ఇకపై రోడ్ల మీద ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులు కనిపించినట్లయితే, చట్టపరంగా కఠినమైన చర్యలుతీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తొలి హెచ్చరికగా కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామని, ఈసారి రిపీట్ అయితే కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని సీఐ రమేష్ తెలిపారు.



# త్వరలో పురపాలక ఎన్నికలు

### పురపాలక శాఖ మంత్రి నారాయణ

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
రాష్ట్రంలో కోర్టు కేసులు కారణంగా ఎన్నికలు నిర్వహించని 21 పురపాలక సంఘాలకు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ తెలియజేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కోర్టు సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించి విలీన గ్రామాల ప్రక్రియ తో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ నిర్ణయంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, పాలకొల్లు సంఘాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. తాడేపల్లిగూడెం లో పేదలకు పట్టాలిస్తామని అయితే ముందుగా స్థల వర్గీకరణ పూర్తి కావలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసి ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. తాడేపల్లిగూడెంలో మాస్టర్ ప్లాన్ అమలకు చర్యలు తీసుకుంటామని గతంలో 120 అడుగుల రహదారిని 80 అడుగులకు కుదించిన సంఘటనలపై నివేదిక తీసుకున్నామని దీనిపై పట్టణ ప్రణాళిక సంచాలకులకు ఉన్నతాధికారులకు వివరాలు పంపమన్నారు. టి డి ఆర్ బండ్ల కుంభకోణంపై విచారణ పూర్తి చేసామని త్వరలో ముఖ్యమంత్రితో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. తణుకులో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకుందని తాడేపల్లిగూడెంలో దీని భిన్నంగా లబ్ధిదారుల పేరు మీద కాకుండా వేరే వారి పేర్ల మీద బాండ్లు ఇచ్చారని అధికారులు అలా ఎలా చేశారు అనేది చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పిట్కో పిల్ల సమస్యలను పరిష్కరించి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. వైఎస్ఆర్సిపి హయాంలో టిట్కో ఇల్లు ఇవ్వకుండా చూపించి బ్యాంకు నుంచి రుణాలు చేసి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేశారు అని ఆయన ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం లబ్ధిదారులకు నష్టం జరగకుండా బ్యాంకులకు 140 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ఈ ఇల్లు పూర్తి చేయాలంటే 7000 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని కేంద్రం 4,500 కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని అయితే మిగిలిన 2500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లి ఎంత చెల్లించే పరిస్థితిలో లేదన్నారు. దీనిపై ముఖ్యమంత్రి త్వరలో చర్యలు తీసుకుంటారని



చెప్పారు. పట్టణంలోని 19వ వార్డులో పర్యటించిన మంత్రి నారాయణ ఒక మేజర్ డ్రైన్ నిర్మాణానికి , నాలుగు రహదారుల నిర్మాణానికి రెండు కోట్ల 85 లక్షల రూపాయలు మంజూరు చేశారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పరిమి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లిగూడెం మండలం ఎల్ అగ్రహారంలో నిర్మించిన టిట్కో ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు.

# మడకశిర సింగల్ విండో డైరెక్టర్‌గా చంద్రశేఖర్ నియామకం

### ఎమ్మెల్యే యం.ఎస్.రాజుకి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి కి కృతజ్ఞతలు తెలిపిన చంద్రశేఖర్

అక్షర విజేత మడకశిర
మడకశిర ప్రాథమిక వ్యవసాయ సింగల్ విండో డైరెక్టర్ గా సీనియర్ బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ను నియమించారు.మడకశిర సింగల్ విండో సొసైటీ కి పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. అందులో బిజెపి కోటా నుంచి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ కి డైరెక్టర్ గా అవకాశం కల్పించారు. కూటమి ప్రభుత్వానికి, నవ్యాంధ్ర నిర్మాత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ . మాధవ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి , వైద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, సంఘటన మంత్రి మధుకర్జి కి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి, మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డికి సత్యసాయి జిల్లా అధ్యక్షులకు నాయకులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తికి రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి కూటమి నాయకులకు ఈ నియామకానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి చంద్రశేఖర్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసారు.



# సౌర శక్తితో శీతలీకరణ

### -శశి విద్యార్థులకు అంతర్జాతీయ గౌరవం

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల తాడేపల్లిగూడెం విద్యార్థుల రూపొందించిన “సౌరశక్తితో నడిచే శీతలీకరణ వ్యవస్థ” ప్రాజెక్ట్, ఐఈఈఈ, ఐ ఏ ఎస్ బిఐ పి సిఎస్ డి ఇంజనీరింగ్ స్టూడెంట్ చాప్టర్ డిజైన్ కాంపిటీషన్ – సౌత్ ఆసియా 2025లో విజేతగా నిలిచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ ప్రాజెక్ట్ మూడు ఉత్తమ ఎంట్రీలలో ఒకటిగా ఎంపికై %వి2000 ఖుణ% (లక్ష అరవై ఐదు రూపాయలు) బహుమతిని పొందింది. ఈ సందర్భంగా ఐఈఈఈ ఐ ఏ ఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల ఆవిష్కరణాత్మకతను చాటిచెబుతోందని వారి విజయం సంస్థలోని పరిశోధన, సామాజిక బాధ్యత, స్థిరమైన సాంకేతికతపై నిబద్ధతను ప్రతిబింబిస్తుందని వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ అన్నారు. ప్రిన్సిపాల్ డా. మహ్మద్ ఇస్మాయిల్ విద్యార్థులకు వారి అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# యువత నైపుణ్యం పెంచుకోవాలి

### - కేజీబీవీ ప్రిన్సిపల్ శాంతి

అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం మండలం చిలకలడోణ కేజీబీవీలో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ శాంతి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి యువశక్తిపై ఆధారపడి ఉందని, నేటి యువత రేపటి సమాజానికి దారిదీపమవుతారని పేర్కొన్నారు. యువత విలాసవంత జీవితానికి కాకుండా, నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకేషనల్ ట్రైనర్ స్వప్న మాట్లాడుతూ నైపుణ్యం వల్లే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు.



# మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బదిలీ కార్మికుల ధర్నా...

అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి లో పనిచేస్తున్న బదిలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాత్రి మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద స ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. తోటి పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా ఆప్కాస్ లో చేర్చి 21000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు బుధవారం నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లుగా చెప్పారు. ఆదివారం, పండుగ రోజుల్లో సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



వేతనం 10000 మాత్రమే ఇస్తున్నారని, 21 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. అనంతరం కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, వైయస్సార్ టియుసి నియోజవర్గ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరాజు, అభ్యుదయ కార్మిక సంఘం నాయకులు ఆర్ సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వై శివ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతీయాలనే

# పేర్ని నాని ప్రయత్నం విఫలం

### -చీకట్లో కార్యకలాపాలు చేసి... తెల్లారి తెలియకుండా పరామర్శించాలని పేర్ని నాని చేసే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### -శాసనమండలి ఛీఫ్ విప్ పంచుమర్తి అనురాధ

అక్షర విజేత మంగళగిరి:
బీసీ మహిళను నీచ రాజకీయంలోకి లాగి, కులాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతీయాలనే పేర్ని నాని ప్రయత్నం విఫలమైందని శాసనమండలి ఛీఫ్ విప్ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.164 సీట్లతో కూటమి ప్రభుత్వం బంపర్ మెజార్టీ తో గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. విజన్ 2047 లో భాగంగా అమరావతి సంపద సృష్టించే రాజధానిగా పరుగులు తీస్తోంది. పోలవరం రాష్ట్రం మొత్తాన్ని ఉద్ధరించడమే కాకుండా ఉత్తరాంధ్రకి ఇండస్ట్రియల్ గా డెవలప్ అయ్యే విధంగా ఉరకలేస్తోంది. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా నారా లోకేష్ ఇండస్ట్రియల్ దిశగా ముందుకు తీసుకెళ్తున్నారు. రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలు బ్రహ్మాండంగా అమలౌతున్నాయి. రాష్ట్రంలోని పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. గంజాయిని రూపు మాపారు. లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా అమలౌతోంది. ఎక్కడా కూడా ఇబ్బంది లేదు. ఇలాంటి పరిస్థితిలో వైసిపి ఎక్కడ భూస్థాపితం అయిపోతుందో అని భయపడి భూస్థాపితం కాబోయే వైసీపీ పార్టీని మళ్ళీ పైకి తీసురావాలనే ఉద్దేశంతో పేర్ని నాని గంజాయి నీళ్లు పోసి వైసిపి పార్టీని మళ్ళీ ఏదో ఒక రకంగా బతికించాలని పన్నాగం పన్నాడు. ఆ పన్నాగంలో భాగంగా కృష్ణా జిల్లాని ఎంచుకున్నాడు. పామర్రు, పెడన, గుడివాడ అన్ని చోట్ల రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడు. చీకటి అంటాడు, చీకట్లో అన్ని చేసేయాలి అంటాడు, తెల్లారి ఎవరికీ తెలియకుండా వెళ్లి పరామర్శించాలంటాడు.. ఇష్టం వచ్చినట్టుగా వైసిపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడు. అవినీతిలో దిట్టైన ఈ పేర్నినాని వందల ఎకరాలు కబ్జా చేశాడు. పేర్ని నాని హైవేలు సైతం వదిలి పెట్టకుండా ఎకరాలు ఎకరాలు మింగేశాడు. విజయనగరంలో కూడా వేల ఎకరాలు కబ్జా చేశాడు. చేపల చెరువులు, పార్కులను కూడా వదిలిపెట్టకుండా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ పేర్ని నాని చివరికి రేషన్ బియ్యంలో కుంభకోణం చేశాడు. అవినీతిలో ఇతనితో పాటు ఇతని భార్యని కూడా దొంగని చేసిన ఈ పేర్ని నాని మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడుతున్నాడు. బీసీ మహిళని రాజకీయంలోకి లాక్కొచ్చి రచ్చరచ్చ చేశాడు. ఈ రాష్ట్రాన్ని లా అండ్ ఆర్డర్ లేకుండా చేసి లబ్ది పొందాలని చూశాడు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, సంక్షేమాన్ని మరుగుపరచటానికి ఊళ్ళు పట్టుకు తిరుగుతున్నాడు. ఊళ్ళు పట్టుకొని తిరగటమే కాకుండా విధ్వంసాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజల్ని రెచ్చగొట్టి భయభ్రాంతులు చేసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగమైన ఒక వీడియోన కూడా బయటపడింది. బీసీల గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు. గౌడ కులానికి సంబంధించిన మహిళని లోకేష్ గారే అల్లరి చేయమన్నారని చెప్పి స్టేట్ మొత్తం మనం ప్రచారం చేయాలి అని చెప్పి సలహాలు ఇస్తూ పేర్ని నాని అడ్డంగా బుక్ అయ్యాడు. ఆనాడు వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అమర్నాథ్ గౌడ్ ని ఏ రకంగా పెట్రోల్ పోసి తగలపెట్టారన్న విషయం బీసీలకు, ముఖ్యంగా గౌడ కులస్తులకు తెలుసు. ఆరోజు అమర్నాథ్ గౌడ్ ని నా అక్కని ఏడిపించొద్దు, ర్యాగింగ్ చేయొద్దు అని చెబితే... సొంత తమ్ముడైన అమర్నాథ్ గౌడ్ మాట్లాడాడని తెల్లవారు జామున ట్యూషన్ కి వెళ్తుంటే నోట్లో గుడ్డలు కుక్కి ఆ పిల్లోడి మీద పెట్రోల్ పోసి చంపితే ఆ కుటుంబానికి ఈరోజు ఉద్యోగం ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. గౌడ కులస్తురాలైన గౌతు లచ్చన్న గారి మనమరాలు గౌతు శిరీషాని అక్రమ కేసులు బనాయించి తప్పుడు కేసులు కట్టడమే కాకుండా అక్రమ సంబంధాలు కూడా అంటగట్టి నైతికంగా గౌతు శిరీషని ఏ రకంగా అవమానించారో రాష్ట్ర ప్రజలకి, గౌడ కులస్తులకి అందరికీ తెలుసు. ఇతర బీసీ కులస్తుల్ని 300 మందికి పైగా హత్యలు చేశారు. బీసీలెవరైనా ఎదురిస్తే నాలుక తెగ్గోస్తామని బహిరంగంగా మాట్లాడారు. లోకల్ బాడీస్ లో బీసీలు లీడర్లు అవ్వకూడదు అని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 34% రిజర్వేషన్ ని తగ్గించేశారు. 16,800 మందిని బీసీ లీడర్లుగా ఎదగకుండా చేసిన మీకు నేడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడఉంది? ఏ రాజారెడ్డి రాజ్యాంగంలో ఉందో చెప్పాలి. బీసీల పార్టీ అంటేనే తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ. తెలుగుదేశం పార్టీ పేటెంట్ రైట్ బీసీలకే దక్కింది. నేడు బీసీ మహిళల గురించి మాట్లాడి ఇష్టం వచ్చినట్టు రాజకీయం చేద్దామనుకుంటే ఎవ్వరు ఊరుకోరు. పేర్ని నాని ఏ విధంగా మహిళల ఆత్మాభిమానం గురించి మాట్లాడతారు. పేర్ని నాని తన ఇంట్లోనివారి ఆత్మాభిమానాన్ని కాపాడలేకపోతే తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు కాపాడారు. కొడాలి నానికి రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడు. నేడు అనవసరంగా నోరు పారేసుకుంటున్నారు. మంత్రి కొడాలి నాని గుడివాడని క్యాసినో, పేకాట గుడివాడిగా మార్చేశాడు. ఎవరైనా క్యాసినో ఆడాలని అన్వేషిస్తే గుడివాడ వెళ్లండని సూచించే స్థాయికి తీసుకొచ్చారు. గుడివాడకు చెడ్డపేరు తెచ్చారు. అందుకే చిత్తు చిత్తుగా ఓడిపోయి తను చేసిన అరాచకాలకి ఎక్కడ అరెస్ట్ అవుతాడో అని భయపడి నాకు ఆ నొప్పు ఉంది ఈ నొప్పు ఉంది గుండె నొప్పు ఉంది అని చెప్పి ఊళ్ళు పట్టుకొని తిరుగుతున్నాడు. అతను లేని లోటును భర్తీ చేసేందుకు 30 రోజుల్లో తిరిగి వస్తాడు అని చెప్పి పేర్ని నాని బయలుదేరాడు. నేడు వెనిగండ్ల రాము ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతోంది.



గుడివాడ మెయిన్ రోడ్ల దగ్గర నుంచి పార్కుల వరకు, కలుషిత నీరు రాకుండా మంచి తాగునీటి సదుపాయం కల్పించే దగ్గర నుంచి చివరికి బస్ స్టాండ్ సైతం అభివృద్ధి చెందింది. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతోంది. దగ్గర నుంచి అవసరమైన చోట సొంత నిధులతో ఈరోజు వెనిగండ్ల రాము ఎమ్మెల్యేగా అక్కడ అభివృద్ధి చేస్తున్నారు. ఇవన్నీ ప్రజల దృష్టికి వెళ్లకూడదని గుడివాడని ఇంకో కడప చేయడానికి ప్రయత్నం చేశారు. కడపకు కూడా నీళ్ళ ఇచ్చింది చంద్రబాబు నాయుడు గారే. కడపలోని పులివెందులనందలి చీని చెట్లకు కూడా నీరందించారు. పేదల నోటికాడి బియ్యాన్ని సైతం దోచుకున్న నీచుడు పేర్ని నాని. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని పంచుమర్తి అనురాధ హెచ్చరించారు.

# పి.ఈ.చిన్నాయపాలెంగ్రామం సూపరి పాలన పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య..

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం దూసుకునిపోతుంది.ఓవైపు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్ళి తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం విజయాలు వివరిస్తూ మరో వైపు క్యాడర్ కు ఎప్పటికప్పుడు డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తూనే ఉన్నారు.దీంతో నిర్ధేశించిన లక్ష్య సాధనలో మమేకమైన తమ్ముళ్ళు ఇంటింటా టీడీపీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈనేపథ్యంలో తొండంగి మండలం పీఈ చిన్నయ్య పాలెంలో గ్రామ రాధ సారధులు నరాలశెట్టి సూర్య ప్రకాష్,వడ్డి రాంబాబు ,తంగెళ్ళ శ్రీను ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య విచ్చేసారు.. అభివృద్ధి ప్రదాయిని యనమల దివ్యకు పుష్పాభిషేకంతో మహిళలు స్వాగతం పలికారు.అనంతరం
సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఇంటింటికి వెళ్ళిన యనమల దివ్య ఇచ్చిన హామీ మేరకు తొలి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్



పథకాలు అమలుకు శుభారంభం పలికిందని పెన్షన్లు 4 వేలుకు పెంపుదలతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలులోకి తీసుకొచ్చిందని తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 13 వేలు చొప్పున నగదు బదిలీ చేస్తామన్నారు.ఈనెలలో అన్నదాత సుఖీభవ ఇస్తామని వచ్చే నెలలో ఆర్టీసీలో ఉచిత బస్ ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు సిపోలు చిన్న,దారా చిన్న, శ్రీను శంకరుడు,వీసం ఆనందరావుతో పాటు తుని



మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, సీనియర్ నేత సుర్ల లోవరాజు తొండంగి మండలం టీడీపీ అద్యక్షుడు చొక్కా అప్పారావు, మండల తెలుగు యువత అద్యక్షుడు బంటుపల్లి అన్వేష్, దూలం మురళి కృష్ణ,పంపా ప్రాజెక్టు చైర్మన్ బైరవర్జుల రామచంద్రమూర్తి (చందు)అరిగెల నర్సింహమూర్తి , పుష్కర ప్రాజెక్టు వైస్ చైర్మన్ కుర్రా వెంకట రమణ,తమరాన సత్యనారాయణ,తమరాన వరలక్ష్మి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే

# రాష్ట్రం సస్యశ్యామలం

### ఎర్రబాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అక్షర విజేత మంగళగిరి రూరల్:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆమె సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి యేడాది పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపట్ట బోయే పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక



సంక్షేమంతో పాటు అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. ఆయా పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం కంటే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. వైసీపీ విధ్వంస పాలనను తిరిగి గాడిలో పెట్టి రాష్ట్రంలో సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డెరెక్టర్ తోట పార్థసారథి, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య, రాష్ట్ర రైతు కమిటీ కార్యదర్శి గాదె పిచ్చి రెడ్డి, అమరావతి జేఏసీ నాయకులు మరియు టీడీపీ ముఖ్య నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, మండల కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి కర్నాటి సత్యనారాయణ, మండల కమిటీ కార్యదర్శి గడదాసు రంగారావు, ఫిరోజ్, తాతారావు, ఎలమంచిలి పద్మజ, లక్ష్మీ, పానయ్య, చింతా జగన్ మోహన్ రావు, పాలకాయల నాగేశ్వరావు, గోపి, ఆలా వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబాలెం గ్రామానికి చెందిన మల్లాడి రాధాకృష్ణకు

# రూ. 5 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కు అందజేత

### -మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాధాకృష్ణ దగ్గరకు వెళ్లి చెక్కు అందజేసిన నాయకులు

అక్షర విజేత మంగళగిరి రూరల్:
మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన మల్లాడి రాధాకృష్ణకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 5 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) చెక్కును కూటమి నాయకులు మంగళవారం అందజేశారు. మల్లాడి రాధాకృష్ణ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఎం సహాయనిధి రూ. 5 లక్షలు మంజూరు చేయించారు. ఆ చెక్కును స్థానిక నాయకులు ఆసుపత్రికి వెళ్లి రాధాకృష్ణకు అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నాయకులు మరియు టీడీపీ ముఖ్య నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, జనసేన నాయకులు ఆకుల అజయ్ బాబు, నీలం అంకారావు, బూత్ కన్వీనర్ గడదాసు రంగారావు, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, ఆకుల పానకాలరావు, దానబోయిన శివ శంకర్ రావు, పలగాని శివప్రసాద్, చప్పిడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు





# ఎస్.ఆర్. పేట, బిళ్లనందూరు

# గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం......

# వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.







అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బిళ్లనందూరు మరియు ఎస్ఆర్ పేట. గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.మండల వ్యవసాయ అధికారి కె.జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నారుమడి సాగు వివరాలు మరియు వరి విత్తనశుద్ధి గురించి వివరించడం జరిగింది . వరి విత్తనాలకు సుడోమోనాస్ పౌడర్ తో విత్తనశుద్ధి చెయ్యడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చునని చెప్పారు . అలాగే అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ కోసం వివరించడం జరిగింది. తొలకరి మినికిట్ మినుములు సాగు చెయ్యమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు పి.జగ్గ అప్పారావు , సురేష్,. విఏఏ లు శ్రీ ను,సాయి మరియు గ్రామ నాయకులు, శ్రీరామ్మూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు .

# తల్లికి వందనానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి

### -జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



అక్షర విజేత,పాడేరు:
జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు తల్లికి వందనం పథకం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బడి బయట పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. విద్య, డిఆర్ డిఏ బ్యాంకులు ఆర్దిక చేకూర్పు, గ్రామ సచివాలయాలు, ఐసిడి ఎస్, వైద్యా ఆరోగ్య శాఖ, నైపుణ్యాభివృద్ధి, గృహ నిర్మాణాల శాఖల పురోగతి పై కలెక్టరేట్ నుండి మంగళవారం వీడికాన్ఫరెస్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం మంజూరులో జాప్యం చేయకూడదన్నారు. ఈనెల 16 నుండి ప్రత్యేక డ్రైవ్ పెట్టి ప్రతీ ఒక్కరికి ఆధార్ నమోదు చేయాలని చెప్పారు. ప్రతీ మూడువ శనివారం స్వచ్ఛాంధ్రా, స్వర్ణాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పర్యాటక ప్రాంతాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్ ను నిరోధించాలన్నారు. ప్రతీ గ్రామం, మండల కేంద్రాలలో ఫ్రడే డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ కాలుష్యపై అందరికి అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు. పీ ఎం జన్మన్ పథకంలో మంజూరు చేసిన అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ అందించాలన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు. ఎం. ఇ. ఓలు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు ప్రతి రోజు రెండు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఎం ఇ ఓలు ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి మార్గదర్శిని కార్యక్రమాన్ని అమలు చేయాలని చెప్పారు. పి ఎం జన్ మన్ పథకం లో మంజూరు చేసిన గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. 8 వేల గృహాలను ఇంకా గ్రౌండింగ్



చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. పూర్తి చేసిన గృహాల నిధులు విడుదలవు తున్నాయని చెప్పారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహచలం, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, ఎల్ డి ఎం మాతు నాయుడు, ఇ ఇ హౌసింగ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

# జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ



అక్షర విజేత,పాడేరు:
ఈనెలాఖరు నాటికి భూమలు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. రీసర్వే లో జాప్యం ఎందుకు చేస్తున్నారని వి ఆర్ ఓలు, విలేజ్ సర్వేలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా భూ సర్వేలో పురోగతి సాధించలేని వి ఆర్ ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. జలాశయాల పరిధిలో ఉన్న రైతులకు డిమాండ్ నోటీసు జారీ చేసి వారి నుండి నీటి పన్నులు వసూళ్లు చేయాలని ఆదేశించారు. తాహశీల్దారు కార్యాలయాల్లో 12 ఆడిట్ పేరాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సూచించారు. ముంపు ప్రభావిత ప్రాంతాలలో పునరావాస ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గోదావరి, శబరి నదులు ప్రవాహాలు పరిశీలించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, 22 మండలాల తాహశీల్దారులు, డిప్యూటీ తాహశీల్దారులు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు





# మారుమూల గ్రామాల్లో

# పిఎం జన్ మన్ ఇల్లు పరిశీలన.

### సకాలంలో ఇల్లు పూర్తి చేసుకోండి -వి. దేవదాస్, జిల్లా విజిలెన్స్,మోనటరింగ్ కమిటీ సభ్యులు.

అక్షర విజేత,అనంతగిరి:
అనంతగిరి మండలంలో కోనాపురం పంచాయితి పరిధిలో గల కరాయిగూడ, అతిమల,కితలంగి గ్రామాలలో ప్రధానమంత్రి జన్ మన్ క్రింద మంజూరైన గృహ నిర్మాణాలను అల్లూరి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం లబ్ది దారుల నుంచి వివరాలు తెలుసుకొని వారికీ పలు సూచనలు,సలహాలు ఇచ్చి ఇల్లు వేగవంతం చేసి పూర్తి చేయాలనీ లబ్ది దారులకు అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అరకువేలి బీజేపీ మండల అధ్యక్షులు ఎస్ రామచంద్ర, కాపీ బోర్డ్ డైరెక్టర్ ఎస్ రాజు,ఏ ఇ హౌసింగ్ నాగేశ్వర రావు, సర్పంచ్,గ్రామపెద్దలు, బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు ప్రతీ నియోజకవర్గంలో 50 నుండి 100 ఎకరాల భూమిని గుర్తించండి

## -ఏటా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లను రూపొందించండి

## -జిల్లా స్థూల ఉత్పత్తిని రెట్టింపు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి- విజన్ యాక్షన్ ప్లాన్ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

అక్షరవిజేత.,ఏలూరు:–

జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు 50 నుండి 100 ఎకరాల భూమిని వెంటనే గుర్తించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, ఎస్పీ కె. పి.ఎస్. కిషోర్, జేసి పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు స్వర్ణాంధ్రఏ2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లను ఏటా 15 వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వచ్చే సమావేశం నాటికి విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాలికను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో సిద్ధంచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, ప్రధాన నగరం విజయవాడ ఏలూరు నగరానికి దగ్గరలో ఉండడం, జాతీయ రహదారి, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపుతున్నారని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన మంచి వాతావరణాన్ని కల్పించి,, పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములను గుర్తించడంతోపాటు, ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువస్తారన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, జిల్లా స్థూల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్నారు. జిల్లాలో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన ఆక్వా, ఉద్యానవనాలు రంగాలలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనతో జిల్లా స్థూల ఉత్పత్తిని రెట్టింపు చేసేలా వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో స్థూల ఉత్పత్తి 72 వేల 314 కోట్ల రూపాయలు కాగా, అందులో 60 శాతం వ్యవసాయం, 35 శాతం ఆక్వా, 19 శాతం ఉద్యానవనాలు నుండి వస్తుందన్నారు. జిలాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, క్రాప్ డైవర్షన్ పధకం కింద మరింత విస్తీర్ణంతో ఆయిల్ పామ్ సాగు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని, పంచాయతీ రాజ్, రహదారులు, భవనాల శాఖకు అదనంగా నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఏలూరు నగరం పరిసరాలలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉన్నాయని, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ తో సేవా రంగంలో పెద్దఎత్తున సంస్థలు ఏర్పాటుచేయవచ్చన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పాలన సాగించాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా , లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా మండల స్థాయిలో సమీక్ష చేసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పశువుల కొనుగోలుకు రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ లోన్లపై అవగాహన కలిగించాలని, ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ప్రతీ పాడి రైతు ప్రభుత్వ పధకాలు సదివినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి ఆయా గ్రామాలలో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజి వంటి ప్రాధమిక సదుపాయాల కల్పలనపై చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యానికిగాను ఇప్పటివరకు 27 యూనిట్లు ఏర్పాటుచేశామని, నూజివీడులో పెద్దతరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని, మిగిలినవి నిర్దేశించిన సమయంలోగా ఏర్పాటుచేస్తామన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని, మిగిలిన నియోజకవర్గాలలో త్వరలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత ఏడాదిలో 40 వేల ఎకరాలలో ప్రకృతి సాగును అమలు చేస్తున్నామని, ఆయిల్ పామ్ పంటను మరో 13 వేల హెక్టార్లలో విస్తరించనున్నామన్నారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, పోలవరం.కొల్లేరు ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం ను కూడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో 3 ప్రాంతాలలో ఫైవ్ స్టార్ హెూటల్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలో ప్రాధమిక సౌకర్యాలైన రోడ్లు, గృహనిర్మాణ, త్రాగునీరుకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి కల్పిస్తున్నామని, ఉచిత గ్యాస్ పధకాన్ని నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. సౌర విద్యుత్ లో లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో 50 ప్రాంతాలలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని, వాటిలో మన రాష్ట్రానికి 3 ప్రాజెక్టులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో కొల్లేరు ప్రాంతాన్ని పెద్ద పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలో ఉందన్నారు. . జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామివేత్తలకు అవసరమైన భూములు అందించేందుకు, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిర్దిష్టమైన సమయాన్ని నిర్ణయించాలన్నారు. జిల్లాలో పండిన పంటలకు అధిక లాభాలు వచ్చేలా ఇక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే స్థానిక రైతాంగం లాభపడుతుందన్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలలో ప్రజలకు ప్రాధమిక సౌకర్యాలు లేక




ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీరు, అంతరాయం లేని, లో వోల్టేజ్ లేని విద్యుత్ ఆయా ప్రాంతాలకు అందించాలన్నారు. పోలవరం, కైకలూరు,పోలవరం, చింతలపూడి ప్రాంతాలలో రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచడంతోపాటు, విద్యార్థుల స్థాయిని అనుసరించి అదనపు తరగతి గదులు నిర్మాణం, మధ్యాహ్న భోజన పధకంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా చూస్తున్నామన్నారు.

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏలూరులో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, వారికి పరిశ్రమల ఏర్పాటులో అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉన్నాయని, కోర్స్ పూర్తిచేసుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఏలూరులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనా అటవీ శాఖ వారు అభ్యంతరాల కారణంగా చేపట్టలేకపోతున్నారన్నారు. దెందులూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాడిపశువుల కొనుగోలుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై రైతులకు మరింత అవగాహన కలిగించాలన్నారు.

చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రవాసాంధ్రులు పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రాధమిక అవసరాలైన రోడ్లు మంజూరుచేయాలని మంత్రి కోరారు. ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ చింతలపూడి నియోజకవర్గంలో పంచాయతీయరాజ్, రహదారులు, భవనాల శాఖకు సంబందించిన రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణాలపై బుధవారం సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో ఫుడ్ పార్క్ ఏర్పాటు, టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలనీ కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల ద్వారాల రోడ్ల నిర్మాణం, ఐ.ఎస్. జగన్నాధపురం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతాన్ని ముంపు బారినుండి రక్షించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కిక్కిస, తూడు, గుర్రపు డెక్క ను తొలగించాలని కోరారు. కొల్లేరు ప్రాంతంలో ఆక్వా రంగం అభివృద్ధికి అంతరాయం, లో వోల్టేజి లేని విద్యుత్ సరఫరాను అందించాలని కోరారు.

ఎస్పీ కె.పి .ఎస్. కిషోర్ మాట్లాడుతూ ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో పరిశ్రమల స్థాపనలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఏలూరు జిల్లా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేని ప్రాంతమని ఇటువంటి వాతావరణంలో పారిశ్రామికవేత్తలు పరిశ్రమలస్థాపనకు ముందుకు వస్తారన్నారు. అమరావతి, విజయవాడ మన జిల్లాకు దగ్గరగా ఉండడం, ఏలూరు పరిసరాలలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉండడంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్నిఏర్పాటుచేసి, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ తో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించవచ్చన్నారు.

డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ యూనిట్ల కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూటమి మోసాలను గ్రామస్థాయిలో చేర్చే బాధ్యత కార్యకర్తలదే.

## అనంతగిరిలో బాబు షూరిటీ,మోసం గ్యారంటీ- కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం






అక్షర విజేత,అనంతగిరి:

అనంతగిరి మండల కేంద్రంలో మండల స్థాయి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం మాట్లాడుతూ.. కూటమి మోసాలను ప్రతి గడపకు చేర్చే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో నిర్వహించినట్లుగానే గ్రామస్థాయిలోనూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత మండల నాయకులు పైన ఉంది అని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరిట హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు.మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నెరవేర్చకపోగా ఏజెన్సీకి అదనంగా పవర్ ప్రాజెక్టులు, స్టార్ హెూటల్ పేరిట గిరిజన చట్టాలను తుంగలోకి తొక్కి ఎందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీన్ని ప్రజలు గిరిజనులు ముక్తకంఠంతో తిప్పికొట్టే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. అనంతగిరి మండలంలో వైఎస్ఆర్సిపి కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కలిసికట్టుగా పనిచేయడాన్ని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ గ్రామస్థాయి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం పై దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని

ప్రధాన కార్యదర్శిలు దోనేరు డేనియల్,గుజ్జలి మధుసూదన్ రావు మాజీ జడ్పిటిసి దూరు గంగన్నదొర, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పాగి అప్పారావు, అంగన్వాడి అధ్యక్షురాలు పాడి కవిత,అరకులోయ, డుంబ్రిగూడ మండల అధ్యక్షులు రామ్మూర్తి, పాంగి పరశురాం అరకు ఉపాధ్యక్షులు పల్టాసి విజయ్,సర్పంచులు రాములమ్మ,,పెంటమ్మ,
అన్నపూర్ణాదేవి,అప్పలమ్మ,
జన్ని సన్యాసిరావు,
సేంబి సన్యాసిరావు,
కొర్ర సింహాద్రి,ఎంపీటీసీ సభ్యులు తవిటి నాయుడు,శిరగం అశోక్ నవీన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు

**మైనింగ్ కు రెవెన్యూ పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి**

**అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు**

**అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరిగింది**

**సిఆర్డిఏ పరిధిలోని గ్రామాలలో రాత్రి గస్తీలు ముమ్మరం**

**మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**

అక్షర విజేత మంగళగిరి:
అక్రమ మైనింగ్ గస్తీలో భాగంగా, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతి లేని అక్రమ మట్టి తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మంగళగిరి గ్రామీణ వై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మురళీకృష్ణ సూచనలతో గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో అక్రమ మైనింగ్ పై ఉక్కు పాదం మోపుతున్న మంగళగిరి గ్రామీణ పోలీసు సిబ్బంది.మంగళగిరి రూరల్ పరిధిలోని చిన్న కాకాని వెస్ట్ బైపాస్ హైవే వెంబడి అనధికారకంగా చట్టవిరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ తో వెళ్తున్న లారీలను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. మైనింగ్ కు తప్పనిసరిగా రెవిన్యూ, పోలీస్ శాఖ అనుమతులను తీసుకోవాలని ఆయన చెప్పారు. అలా కాకుండా అక్రమ మైనింగ్ జరిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. సి ఆర్ డి ఏ పరిధిలోని గ్రామాలలో రాత్రి గస్తీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని అక్రమ మైనింగ్ జరిపితే కఠిన చర్యలు తప్పవని మంగళగిరి గ్రామీణ, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ స్పష్టం చేశారు



# శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ

గుడ్లూరు,
ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరు మండల కేంద్రంలో గుడ్లూరు మిట్టపాలెంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో నేత్రపురి శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 85 మంది పిల్లలకు సుమారుగా పదివేల రూపాయల పైచిలుకు నోట్ పుస్తకాలు పలకలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. గత గురువారం గురు పౌర్ణమి శుభదినాన్ని పురస్కరించుకొని దాతల సహకారంతో పాఠశాలలోని మొదటి తరగతి,రెండవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పలకలు బలపాలు నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. ఈరోజు కొంతమంది మనసున్న దాతల సహకారంతో మూడు,నాలుగు, ఐదు తరగతులు పిల్లలకు నోటు పుస్తకాలు,పెన్నులు అందించడం జరిగింది ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు మాట్లాడుతూ గత గురువారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొంతమంది దాతల సహకారంతో ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి పిల్లలకు పలకలు, బలపాలు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే మరికొంతమంది దాతల సహకారం తీసుకుని మిగతా తరగతిలోని పిల్లలకు కూడా నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆరోజు చెప్పిన విధంగా మరికొంతమంది దాతలు సహకారం తీసుకొని ఈరోజు మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేశారు.

విద్యార్థినీ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని ప్రయోజకులై మీరు చదువుకున్న పాఠశాలకు మీకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు, మీ తల్లిదండ్రులకు, ఈ దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. మేము అడగగానే ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరించినటువంటి దాతలను అ సీతారామాంజనేయ స్వామి చల్లగా చూడాలని కోరేరు. దాతల సహకారంతో ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందుందు మరిన్ని చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరు ప్రమీల సుధాకర్ గారు ఎయిర్టెల్ చిన్న గారు మరియు కొత్తూరు



రాజేంద్రప్రసాద్ గారి కుమారుడు మణిదీపు,పూజ శ్రీ మెడికల్ షాప్ మనోహర్, పాజర్ల బ్రహ్మయ్య, గుర్రం ఆదినారాయణ, అలాగే స్కూల్ హెడ్మాస్టర్ నాగరాజు కుమారి, టీచర్స్ రామాల. తిరుపతి రెడ్డి , రహంతుల్లా, మెహ్రూనీషా బేగం, రావూరి రేవతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లూరు,గుండ్లపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది



గుడ్లూరు, మంగళవారము గుడ్లూరు - 2 మరియు గుండ్లపాలెం ఆర్ ఎస్ కె పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షత న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ s ా ం ్ య ( s ్ వ ు ం . ఈ కార్యక్రమంలో నానో యూరియా యొక్క ప్రముకృతను వివరిస్తూ వ్యవసాయ రంగంలో ప్రపంచవ్యాప్తంగా మారుతున్న కాలానికి అనుగుణంగా అనేక మార్పులు వస్తున్నాయి మనవి చేసారు. ప్రపపంచంలోనే మొదటిసారిగా నానో యూరియాను ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ లిక్విడైజ్డ్ నానో యూరియా వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించామనీ, త్వరలోనే రైతులకు అందుబాటులో తీసుకువస్తామని ఆ సంస్థ పేర్కొంది. ఈ లిక్విడైజ్డ్ నానో యూరియాకు కేంద్ర ప్రభుత్వం నుంచి సైతం ఇప్పటికే అనుమతి లభించింది. ప్రపపంచవ్యాప్తంగా ఎక్కువగా ఉపయోగించే ఎరువులలో యూరియా ఒకటి. భారత్ లోనూ దీనిని అధికంగానే వాడుతున్నారు. తక్కువ ధరలోనే మార్కెట్ లో అందుబాటులో ఉండటంతో దీనిని రైతులు సాగులో అధికంగా వినియోగిస్తున్నారు. ఒక్కోసారి యూరియా ఎరువుల కొరత ఏర్పడిన సందర్భాలు సైతం ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే సాంప్రదాయ యూరియా ప్రత్యామ్నాయంగా ఇఫ్కో సంస్థ గుజరాత్ లోని కలోల్ లోని ఎరువుల తయరీ యూనిట్ లో నానో యూరియాను ఉత్పత్తి చేస్తోంది. అక్కడి నానో బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ (ఎన్ బీ ఆర్ సీ)లో యాజమాన్య టెక్నాలజీ ద్వారా దీనిని దేశీయంగా అభివృద్ధి చేశారు. నానో యూరియాలో నత్రజని కంటెంట్ దాదాపు 46 శాతం వరకు ఉంటుంది. తక్కువ ధరకే అందుబాటులోకి వచ్చింది . సాగు ఉత్పాదకత పెంచడంలో ఎరువులు కీలకం. అదే సమయంలో పర్యావరణాన్ని కాపాడటం అంతే ముఖ్యం. ఈ నానో యూరియాతో పర్యావరణ కాలుష్యం సైతం తగ్గుతుంది. ఇందులోని మెరుగైన పోషకాలు పంట నాణ్యతను పెంచుతాయి. సాంప్రదాయక యూరియాతో పోలిస్తే ధర తక్కువ. సాధారణంగా రైతులు ఒక పంట కాలంలో ఎకరాకు రెండు బస్తాల వరకు యూరియా వినియోగిస్తారు. పంటను బట్టి ఇది మారుతుంది కూడా. అయితే, కొత్తగా వచ్చిన నానో యూరియా 500 మిల్లీ లీటర్ల బాటిల్ నానో యూరియాలో 4 వేల పీపీఎంల నత్రజని ఉంటుంది. అంటే ఒక సాంప్రదాయ యూరియా బస్తాను ఇది భర్తీ చేస్తుందనీ, అందుకు సమానమైన నత్రజని పోషకాలను అందిస్తుంది. కావున రైతు సోదరులు అందరు నానో యూరియాను వాడటం అలవాటు చేసుకోవాలసినదిగా మనవి చేశారు. ఈకార్యక్రమములో గ్రామ నాయకులు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు సౌభాగ్యవతి, సుధారాణి , తేజశ్రీ , %ూవీజ% నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు రైతులు పాల్గొన్నారు.



# శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

గుడ్లూరు,
ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామసేవఖ్ అధ్యక్షతన ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించడం కోసం ఆర్థిక సహాయం అందించినటువంటి వారు గుడ్లూరు మిట్టపాలెం వాస్తవ్యులు గండు కోటేశ్వరరావు కుమారుడు గండు సురేష్ బాబు సహకారంతో సుమారు 300 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సురేష్ రాలేకపోయినందున నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాకులే ఈ కార్యక్రమాన్ని జరిపించారు. వారి చేతుల మీదగా బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు గ్రామస్తులకు చల్లని మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు మాట్లాడుతూ వేసవికాలం ఆరంభం నుంచి అంటే సుమారుగా మూడు నెలల నుంచి మంచినీటి చలివేంద్రాన్ని మరియు వారానికి మూడు రోజులపాటు



ఈ చల్లని మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. స్వతహాగా మంచి వ్యక్తిత్వం ఉన్న సురేష్ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందించడం నిజంగా సంతోషించదగిన విషయము అని తెలియజేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలకు సహకరించే దాతలు అందరిని ఆ సీతారామాంజనేయ స్వామి మరియు నేత్రపురి నీలకంఠేశ్వర స్వామి చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు తుమ్మలపెంట కొండయ్య శెట్టి ,నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులు ఎయిర్టెల్ చిన్న, యిన్నమూరి ప్రమీల సుధాకర్ , ఆర్యవైశ్య యూత్ పాజర్ల బ్రహ్మయ్య, పూజశ్రీ మెడికల్ షాప్ మనోహర్, ఎలక్ట్రికల్ షాప్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి అమ్మవారికి అభిషేకం, శాకాంబరి అలంకారం



కందుకూరు, : పొట్టి శ్రీరాములు బజారు లో శ్రీ కోదండ రామాలయం నందు ఉన్న శ్రీ సరస్వతి అమ్మవారి శాకాంబరీ ఆలంకారం సందర్భంగా ఈరోజు ఉదయం ఆలయ అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, చందనాభి షేకం కన్నుల పండుగ గా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి శాఖంబరి అలంకరణ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సురేష్ రెడ్డి దాతృత్వం





కందుకూరు
కందుకూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో తన సేవా కార్యక్రమాలతో చిరపరిచితులైన సురేష్ రెడ్డి (చికెన్ సెంటర్) స్థానిక మార్కెట్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం నందు ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ, అరటి పండ్లను అందించి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి ఆత్మీయులు, మిత్రులు దొండపాడు కు చెందిన బుస్సారెడ్డి కృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా పాలుపంచుకోవడం విశేషం. %ాబతీవంష్ట్ర% రెడ్డితో పాటు ఆయన కుమారుడు మోహన్ కిషోర్ రెడ్డి, మరియు స్నేహితులు, అభిమానులు సమక్షంలో ఈ కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది.

# గౌరవరంలో ఎద్దుల పోటీలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి,
కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో పోలేరమ్మ తల్లి పొంగళ్ళు, కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఎద్దుల పోటీలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.



# కలెక్టర్ విస్తృత పర్యటన

కావలి,
నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారంనాడు కావలిడివిజన్ అల్లూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు.అందులో భాగంగా తొలుత అల్లూరు-2 లోని నాగుల దేవి గుంటవద్ద జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేస్తున్న కాలువ పూడికతీత పనుల సునినిసితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ రైతు కూలీలతో ముచ్చటిస్తూ ఎన్ని పని దినాలు పూర్తి చేశారు, ఎంత వేతనం పొందారు అదేవిధంగా ఉపాధి హామీ పనులు కాకుండా వేరే పనులు ఏమైనా చేస్తున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డులు పొందని వారు తక్షణమే ఆధార్ కార్డులు పొంది ప్రభుత్వం అందిస్తున్న గృహ వసతిని పొందాలని సూచించారు. అనంతరం ఆర్కే (%=ఖ%) డిగ్రీ కాలేజీలో నైపుణ్యత శిక్షణ అభివృద్ధి ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన దివాకర్ రెడ్డి హౌసింగ్ లే -ఔట్ తనిఖీ చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులు నివసించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్లాబ్ వరకు వచ్చిన ఇళ్ళను వెంటనే పూర్తి చేయాలన్నారు.స్థానికులు మాట్లాడుతూ నీటి వసతి లేనందున పూర్తయినగృహాలలో లబ్ధిదారులు ఇంకా చేరలేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. తక్షణమే దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ నీటి వసతి లభించేలా సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. మరుగుదొడ్లను మరియు విద్యార్థులకు అందిస్తున్న కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు. పిదప విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. స్థానికులు మరుగుదొడ్ల ద్వారా వచ్చే వ్యర్థమైన నీరు వల్ల సమస్యలుఉత్పన్నమవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే మురుగనీరు సమస్యను పరిష్కరించాలని మండల అభివృద్ధి అధికారి రజినీకాంత్ కు సూచించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో కాలువల పూడిక తీత పనులు ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టడం జరిగిందని అన్నారు. రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు ముగ్గు చూపాలని రైతు సాధికార సంస్థలతో పనులు చేయాలని ఆయన సూచించారు. కాలువలు వద్దున చెట్లను నాటించి పచ్చదనం పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నైపుణ్యత శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళలకు ఉపాధి కల్పించే విధంగా



బ్యాంకు నుండి రుణాలు పొదుపు సంఘాల నుంచి మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహంలో వసతులు బాగున్నాయని 100% అడ్మిషన్లు పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సంక్షేమ వసతి గృహాలలో 95% అడ్మిషన్లు జరిగాయన్నారు. జిల్లాలో అన్ని వసతి గృహాలలో పూర్తిస్థాయిలో అడ్మిషన్లు చేపట్టడానికి తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వెనుకబడిన తరగతుల వసతి గృహంలో ఇస్తున్న భోజనం బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి వంశీకృష్ణ, అల్లూరూ మండల రెవెన్యూ అధికారి లక్ష్మీనారాయణ, మండలాభివృద్ధి అధికారి రజినీకాంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యశ్రీకి కూచిపూడిలో రాష్ట్ర ప్రథమ స్థానం.

### - నేతాజీ విద్యార్థి ప్రతిభ.

ఆలమూరు,
విశాఖపట్నం నాట్యరవళి సంగీత, నృత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 36వ ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డ్యాన్స్ పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ పాఠశాలలో 7వ తరగతి చదువుచున్న గుండుబోగుల దివ్యశ్రీ చిన్న వయస్సులో కూచిపూడిలో మంచి ప్రతిభ కనబరచి ప్రేక్షకులను అబ్బురపరచడంతో రాష్ట్ర ప్రథమస్థానం కైవసం చేసుకుంది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నేతాజీ పాఠశాల కరస్పాండెం తుమ్మ శ్రీనివాసు, ప్రిన్సిపాల్ టి. అరుణ, దూలం స్వామి, సిద్ది రెడ్డి సూరిబాబు, మద్దూరి ప్రసాద్, రాజశేఖర్, పోలావతి, సుంకర దుర్గ, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి బిసి ఐక్యత భవన్ నాయకుడు రక్తదానం

కావలి,
కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది ఈ విషయం తెలుసుకున్న బీసీ భవన్ నాయకులు రాజు వెళ్లి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. బ్లడ్ డోనర్స్ గా వీరు చూపిన స్ఫూర్తికి పలువురు ఐక్యత భవన్ నాయకుడు రాజు ను



అభినందించారు.ప్రతి మూడు నెలలకి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యత భవన్ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ , ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద్, ఏరియా ఆసుపత్రి డాక్టర్ విజయ వాణి , సిబ్బంది పాల్గొన్నారు.

## వేలమూరి రమణా రెడ్డి మాతృమూర్తి బౌతిక ఖాయన్ని కి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే

కావలి,
కావలి పట్టణం 5వ వార్డుకు చెందిన వేలమూరి రమణారెడ్డి మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం పాతూరులోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక ఖాయాన్నిదర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ తల్లి పొంగళ్లు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి,
కావలి పట్టణం 1వ వార్డు అదవిరాజు పాలెంలో జరిగిన పోలేరమ్మ తల్లి గ్రామ పొంగళ్ల మహోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, స్థానిక నాయకులు కొండా వెంకట్రావు, వెంకటేశ్వర్లు, జీవ, తదితరులు పాల్గొన్నారు..







## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

ఆలమూరు, : ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడానికి విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం వాడపాలెంలోని ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకుని ఎమ్మెల్యేను కలుసుకొని ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకున్న ఆలమూరు జూనియర్ కళాశాల భవనాలు తొలగించాల్సిందిగా ఆర్ అండ్ బి 2019లో నివేదిక ఇచ్చిందని, మరలా ఆర్ అండ్ బి అధికారులు సోమవారం కళాశాల పాత భవనాలను పరిశీలించి పూర్తిగా తొలగించాలని గత నివేదికను సమర్థిస్తూ మరో మారు నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అలాగే నూతన కళాశాల భవనం నిర్మితమయ్యే వరకు ప్రస్తుతం ఆలమూరు జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఎమ్మెల్యే సత్యానందరావు కృషితో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం ఉన్న ఆధునిక నిర్మాణాలకు జతగా మరో నాలుగు తరగతి గదుల నిర్మాణం తో పాటు కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సైతం అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి.



కడియం, : కడియం గ్రామానికి చెందిన అక్కచెల్లెళ్ళు పంద్రిల్ల వీర నాగ వల్లి (17), వ ం ద్రి ల్ల పద్మ ప్రియ (16) మంగళవారం ఉదయం కడియం గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయానికి వెళతామని ఇంటిలో చెప్పి బయటకు వెళ్లారని, ఇప్పటివరకు తిరిగి రాలేదని, వారి తండ్రి పంద్రిల్ల వెంకన్న కడియం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు. వీరిలో పెద్దమ్మాయి పదవ తరగతి చిన్నమ్మాయి తొమ్మిదవ తరగతి చదివి, ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నారని, బయటకు వెళ్లేటప్పుడు పంజాబీ డ్రెస్సులు ధరించి ఉన్నారని, వారి కూడా సెల్ ఫోన్ తీసుకు వెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. వీరి ఆచూకీ తెలిసినవారు కడియం పోలీస్ స్టేషన్ 9440796587, 9347705890 నెంబర్లలో తెలియపరచాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కోరారు.

## మీడియేషన్ ఫర్ నేషన్ పై అవగాహనా ర్యాలీ.

ఆలమూరు,
సుప్రీం కోర్ట్, హై కోర్ట్ మార్గనిర్దేశాల మేరకు జూలై 10 నుండి 16వ తేదీ వరకు "మీడియేషన్ ఫర్ నేషన్" వారోత్సవాలను జరుపుతున్న సందర్భంగా మండల కేంద్రమైన ఆలమూరు సివిల్ జడ్జ్ కోర్టు ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కోర్ట్ ఆవరణ నుండి వినాయక గుడి వరకు సాగిన ఈ ర్యాలీలో జూనియర్ సివిల్ జడ్జ్ ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ మధ్యవర్తిత్వ పద్ధతి (మేడియేషన్) గురించి అవగాహన కలిగి ఉండాలని, కోర్టులో పెండింగ్లో ఉన్న సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులను




మద్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చునని, దీని వల్ల సమయం, ధనం వృథా కాకుండా, శాంతియుతంగా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

కావలి,
కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు..

## మేజిషియన్ మాధవరావుకు గురుపురస్కార్ అవార్డ్ ప్రధానం




కావలి,
పల్నాడు జిల్లా నరసరావుపేటలో మూడు రోజుల నుండి అఖిలభారత బ్రాహ్మణ మహాసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలలో మంగళవారం రోజున వేములపాటి మాధవరావుకు "గురుపురస్కార్" అవార్డుతో సత్కరించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వంచే హంస అవార్డ్ పొందడము..ఇప్పుడు అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘం వారు "గురు పురస్కార్" అవార్డ్ తొ సత్కరించడం నా అదృష్టంగా బావిస్తున్నను అని, మీ ఆశీస్సులతో ఈ రంగంలో మరింతగా కృషి చేసి మీ అభిమానమును మరింతగా పొందగలను అనివినమ్రతతో కళారత్న హంస అవార్డు గ్రహిత పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార్ అవార్డు గ్రహీత వేములపాటి మాధవరావు ఒక ప్రకటనలో తెలియజేసారు.



# జూనియర్ ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాపై కీలక అప్డేట్ ఇచ్చిన నాగవంశీ

ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో ఓ పౌరాణిక చిత్రం రానున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఈ సినిమాను భారీ రేంజ్ లో నిర్మించబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి నాగవంశీ కీలక అప్డేట్ ఇచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ ను రాముడిగా, కృష్ణుడిగా చూసిన తనకు జూనియర్ ఎన్టీఆర్ ను దేవుడుగా చూపిస్తున్నాననే ఆనందం ఉందని నాగవంశీ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వెంకటేశ్, త్రివిక్రమ్ సినిమా ఆగస్ట్ నుంచి ప్రారంభమవుతుందని... వచ్చే ఏడాది మధ్యలో తారక్ తో సినిమాను ప్రారంభిస్తామని తెలిపారు. విజయ్ దేవరకొండ ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని నాగవంశీ అన్నారు. ఆయనను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు.



మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ సినిమా 'వార్ 2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా గురించి నాగవంశీ మాట్లాడుతూ... ఈ చిత్రంలో తారక్ పరిచయ సన్నివేశం సినిమాకే హైలైట్ గా ఉంటుందని చెప్పారు. తారక్, హృతిక్ ల మధ్య ఫైటింగ్ సీన్ అద్భుతంగా ఉంటుందని... ఆ ఒక్క సీన్ చూసే తాను ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది వదంతులు మాత్రమేనని... ఇద్దరికీ సమానమైన నిడివి ఉందని చెప్పారు

# వెండితెర వెన్నెల శిల్పం .. బి.సరోజాదేవి

**-1960లలో దూసుకుపోయిన కథానాయిక**
**-మూడు భాషల్లో స్టార్ హీరోయిన్ గా సందడి**
**-విశాలమైన కళ్లతో చేసిన విన్యాసం**
**-ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకున్న అభినయం**

తెలుగు తెరపైకి ఎంతోమంది అందమైన కథానాయికలు వచ్చి వెళ్లారు. వాళ్లందరిలో చాలా తక్కువ మంది మాత్రమే ఎక్కువమంది మనసులలో నిలిచిపోయారు. అలాంటి కథానాయికల జాబితాలో బి.సరోజాదేవి ఒకరుగా కనిపిస్తారు. తెలుగు .. తమిళ .. కన్నడ భాషల్లో వరుస విజయాలతో దూసుకుపోయిన నాయిక ఆమె. ఈ మూడు భాషల్లోను స్టార్ హీరోయిన్ గా కొనసాగడం ఆమెకే సాధ్యమైంది. ఆమె డేట్స్ కోసం ఆనాటి స్టార్ హీరోలు వెయిట్ చేశారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

తెలుగులో సావిత్రి .. జమున .. కృష్ణకుమారి వంటి హీరోయిన్స్ బరిలో ఉండగా, మరొకరు ఆ వరుసలో చేరే ఆలోచన కూడా చేయని రోజులవి. ఎందుకంటే ఎన్టీఆర్ .. ఏఎన్నార్ సినిమాలలో హీరోయిన్ గా ఛాన్స్ రావడం అంత తేలికైన విషయం కాదు. సావిత్రి .. జమున .. కృష్ణకుమారిని దాటుకుని మరొకరికి వెళ్లడమనేది దాదాపుగా అసాధ్యం అన్నట్టుగా ఉండేది. అలాంటి ఒక చట్రాన్ని దాటుకుని వెళ్లి, ఇద్దరి కాంబినేషన్ లోను సూపర్ హిట్ సినిమాలు చేయగలగడం విశేషం.

1960లలో వరుస విజయాలతో సరోజాదేవి దూసుకుపోయారు. 'పెళ్లి కానుక'లో తన ప్రేమను త్యాగం చేసే వాసంతి పాత్రలో .. జగదేకవీరుని కథలో ఇంద్రుడి కుమార్తెగా .. 'శ్రీ కృష్ణార్జున యుద్ధం'లో సుభద్రగా .. 'అమరశిల్పి జక్కన'లో మంజరిగా .. 'శకుంతల'లో టైటిల్ రోల్ లోను ఆమె మెప్పించారు. చక్కని చిరునవ్వు .. చేపల్లా తళుక్కున మెరిసే కళ్లు .. ముద్దుముద్దు మాటలు సరోజాదేవిలో ప్రధానమైన ఆకర్షణగా నిలిచాయి. అవే మిగతా హీరోయిన్స్ పోటీని తట్టుకుని ప్రత్యేకమైన స్థానంలో నిలిచేలా చేశాయి. 'జగదేకవీరుని కథ' చూస్తే, నిజంగానే ఆమె దేవలోకం నుంచి దిగివచ్చిందేమో అనిపిస్తుంది. 'అమరశిల్పి జక్కన'లో ఆ శిల్పి ఆమె రూపాన్ని చెక్కుతాడు. తెరపై ఆ శిల్పాన్ని చూడాలో .. ఆ పక్కనే ఉన్న సరోజాదేవిని చూడాలో ప్రేక్షకులకు అర్థం కాదు. అప్పుడే ప్రాణం పోసుకున్న శిల్పం లాంటి సరోజాదేవికి ఆ కాలంలో ఉన్న అభిమానుల సంఖ్య తక్కువేమీ కాదు. కొన్ని దశాబ్దాల పాటు ఆమె తిరుగులేని కథానాయికగా కొనసాగారు. భౌతికంగా ఇప్పుడు ఆమె లేకపోయినా, చురుకైన కళ్లతో ఆమె చేసిన విన్యాసం ప్రేక్షకుల మనోఫలకంపై ఎప్పటికీ నిలిచిపోతుంది.



# 100వ టెస్టులో వరల్డ్ రికార్డు నమోదు చేసిన స్టార్క్

**-వెస్టిండీస్ పై ఆసీస్ ఘన విజయం**
**-204 పరుగుల ఛేజింగ్ లో 27 పరుగులకే కుప్పకూలిన విండీస్**
**-15 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టిన స్టార్క్**
**-అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్ గా రికార్డ్**

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ తన 100వ టెస్ట్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ప్రపంచ రికార్డు సృష్టించాడు. కింగ్స్‌టన్ సబీనా పార్క్‌లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్క్ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 15 బంతుల్లోనే 5 వికెట్లు తీసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఈ రికార్డు ఎర్నీ తోషాక్, స్టువర్ట్ బ్రాడ్, స్కాట్ బోలాండ్ (19 బంతులు) పేరిట ఉంది. ఈ టెస్టులో 204 పరుగుల లక్ష్యఛేదనతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన వెస్టిండీస్ 27 పరుగులకే కుప్పకూలింది. స్టార్క్ మొత్తం 6 వికెట్లు తీయగా, స్కాట్ బోలాండ్ హ్యాట్రిక్ సాధించడం విశేషం. ఆసీస్ బౌలర్ల ధాటికి విండీస్ ఇన్నింగ్స్ లో ఏడుగురు బ్యాట్స్ మెన్ డకౌట్ అయ్యారు. జస్టిన్ గ్రీవ్స్ చేసిన 11 పరుగులే ఆ జట్టులో అత్యధిక స్కోరు. ఇక ఇదే మ్యాచ్ తో స్టార్క్ టెస్టుల్లో 400 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ఈ ఘనత సాధించిన నాలుగో ఆసీస్ బౌలర్ గా నిలిచాడు





# ఫ్లాపులలోను పారితోషికాన్ని పరిగెత్తిస్తున్న శ్రీలీల!

తెలుగు తెరపై శ్రీలీల రాకెట్ వేగంతో దూసుకొచ్చింది. పూజ హెగ్డే .. రష్మిక .. కీర్తి సురేశ్ జోరు ఇక్కడ కొనసాగుతూ ఉండగానే శ్రీ లీల ఎంట్రీ ఇచ్చింది. వరుస అవకాశాలతో దూసుపోయింది. ఒకానొక దశలో ఎక్కడ చూసినా ఆమె సినిమా షూటింగులే కనిపించాయి. ఆ స్థాయిలో ఈ మధ్య కాలంలో జోరు చూపించిన కథానాయికలు ఎవరూ లేరనే చెప్పాలి. స్టార్ హీరోల సరసన సందడి చేస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు ఓ కొత్త హీరో జోడీ కడుతోంది. ఆ సినిమా పేరే 'జూనియర్'. 'జూనియర్' ఓ కన్నడ సినిమా. గాలి జనార్ధనరెడ్డి తనయుడు కిరీటీ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో, అతని జోడీగా శ్రీలీల ఆడిపాడనుంది. కీలకమైన పాత్రలో జెనీలియా కనిపించనుంది. రాధాకృష్ణా రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమాను, ఈ నెల 18వ తేదీన విడుదల చేయనున్నారు. అందుకు సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. ఈ సినిమా కోసం శ్రీలీల భారీ పారితోషికం తీసుకుందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.శ్రీలీల ఖాతాలో భారీ హిట్లు ఉన్నాయి. వాటి సంఖ్య తక్కువే అయినా అవి చూపించిన ప్రభావం ఎక్కువ. కొంతకాలంగా శ్రీలీలకు పెద్ద హిట్లు లేవు. అలాగని చెప్పి ఆమె క్రేజ్ ఏమీ తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు .. తమిళ .. హిందీ సినిమాలు ఉన్నాయి. అలాంటి ఆమె ఒక కొత్త హీరో జోడీగా ఓకే చేయడమంటే రిస్క్ తో కూడిన వ్యవహారమే. కథా భారమంతా ఆమెనే మోయవలసి ఉంటుంది. అందువల్లనే భారీ మొత్తాన్నే పారితోషికంగా తీసుకుందనే టాక్ వినిపిస్తోంది. ఆమె అత్యధిక పారితోషికం అందుకున్న సినిమా ఇదేనని అంటున్నారు. మరి ఈ సినిమా శ్రీలీలకి పారితోషికం మాత్రమే మిగిలేలా చేస్తుందా? సక్సెస్ ను కూడా తీసుకొస్తుందా? అనేది చూడాలి

**-శ్రీలీల తాజా చిత్రంగా 'జూనియర్'**
**-కన్నడలో రూపొందిన సినిమా**
**-ఈ నెల 18వ తేదీన సినిమా విడుదల**
**-హీరోగా గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు పరిచయం**
**-సినిమా భారమంతా శ్రీలీలపైనే**

# అందుకే పుకార్లను నమ్మరాదు:

## -నిధి అగర్వాల్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఈ క్రమంలో, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోషన్లలో పాల్గొంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమా షూటింగ్ చాలా టైమ్ తీసుకుందని కొందరు అంటున్నారని... పవన్ కల్యాణ్ పాలిటిక్స్ లో ఉంటూనే సినిమాకు చాలా సమయాన్ని కేటాయించారని చెప్పింది. ఆయన ఎంతో కష్టపడ్డారని తెలిపింది. మూవీకి అంత సీన్ లేదని, అందుకే లేట్ అవుతోందని కామెంట్స్ వచ్చాయని... ట్రైలర్ వచ్చాక వాటికి చెక్ పడిందని నిధి వ్యాఖ్యానించింది. సినిమా అద్భుతంగా ఉందనే కామెంట్లు ఇప్పుడు వస్తున్నాయని... అందుకే పుకార్లను నమ్మరాదని చెప్పింది. మరోవైపు ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఈ నెల 20న వైజాగ్ లో నిర్వహించనున్నారు

